# మరో అభాగిని కథ

★

రచన:

శ్రీమతి పసల సీతారత్నమాంబ



టేబుల్‌మీద తన అడ్రసుతో వున్న కవరుచూసి అటూ యిటూ త్రిప్పిచూసింది లలిత. అనుమానం లేదు. తన చెల్లి రమ తనకు వ్రాసిన లెటరే. కళ్ళనుండి జలజల రాలాయి నీళ్ళు. గుండెలను మెలి త్రిప్పేసేబాధ రెండు చేతులతోను ముఖం కప్పుకుంది. తనివితీరా ఏడ్చింది. కళ్ళు తుడుచుకుని లెటరు చదవ నారంభించింది.

అక్కా!

నీవీ లెటరు చదివేసరికి ఈలోకంలో వుండను. కాని లెటరు చదివి వన్నర్థం చేసుకోమని ఆర్థిస్తూ ప్రార్థిస్తున్నాను. లెటరు పాలతం చదవకుండా చించిపారేయకు. అక్కా నేనెలాంటిదాన్నో తెలుసుగా. స్వతంత్రభావాలు నావి. ముక్కుకు సూటిగా పోయేదాన్ని. నా స్వేచ్ఛాస్వాతంత్ర్యాల కడ్డుచెపితే అంతెత్తున లేచేదాన్ని. నీవు పెళ్ళయి వెళ్ళిపోవడంతో అంతా నన్ను గారాబం చేసేవారు. నా ఇష్టాని కెవరూ అడ్డు చెప్పలేకపోయారు. దానికితోడు నాన్న సపోర్టు వుండనేవుంది.

అందుకే అమ్మ, బామ్మ, ఆఖరికి అన్నయ్యకూడ మగరాయుళ్ళలా పొరుగూరితోవుండి చదవటం బాగుండదని ఎన్నిచెప్పినా వినకుండ పట్టణంలో కాలేజీలో చేరాను. ఇది ఇరవయ్యోశతాబ్దమని బామ్మలకాలంలోలాగ వంటింటికే పరిమితంకాదు, స్త్రీ జీవితం. పురాతన స్త్రీకి ఇల్లూ, పిల్లలు, భర్తా, ఇదే ప్రపంచం వేరే ప్రపంచంతో సంబంధం వుండేదికాదు. ఈనాటి స్త్రీలలా లాగే, పురుషులతోపాటు సమానహక్కులు కావాలని పోరాడుతున్నారు. విజయం సాధిస్తున్నారు. ఏమనిషిమీదైనా విశ్వాసమనేది ఒకటేనని, ఏవూరైనా పట్టింపులేదనీ, మంచీ, చెడు నాకు తెలుసనీ ఎలాగైతేనేం పట్టుదల నెగ్గించుకున్నాను. నాన్న నామాటలకు సంబరపడిపోయారు. అన్నయ్య వయసుకుమించిన మాటలు అంటూ విసుక్కున్నాడు. అమ్మ, బామ్మ గొణుక్కున్నారు.

* * *

ఫైనల్ బి. ఏ. పరీక్షలు తృప్తిగారాశి ఉషారుగా ఇంటికి వచ్చిన నేను అమ్మ పెళ్ళిచూపు లంటుంటే ఆశ్చర్యపోయాను. అదీకాక 50 వేలిచ్చి వరుణ్ణి కొనుక్కోవటం సుతారము ఇష్టంలేదు. అమ్మతో వాదించి ప్రయోజనం లేదు. అన్నయ్య, బామ్మ అందరూ ఒకటే. అందుకే నాన్నదగ్గర కెళ్ళాను.

ఏమ్మా రమా అన్నారు నాన్న. నా అభిప్రాయాలన్నీ నాన్నతో చెప్పాను. కట్నంతో వరుణ్ణి కొనుక్కోవటంకంటె బ్రహ్మచారిణిగా వుండిపోతాను. నా ఫ్రెండ్ సరళ పెళ్ళి చేయటానికి వాళ్ళ అమ్మా, నాన్న, ఎన్ని ఇబ్బంది పడ

రొ్కున్నారో ఇప్పటికీ జ్ఞాపకం. ఇల్లు అమ్మి కూతురు పెళ్ళిచేసి, అద్దె ఇంట్లో చాలీ చాలని జీతంతో సంసారం నెట్టుకొస్తున్న సరళవాళ్ళనాన్నను చూస్తే చెప్పలేని జాలి. సరళను చూస్తే మహాకోపం. సరళెప్పుడైనావస్తే ఆమాటే అనేదాన్ని. నీకేమి పెళ్ళి చేసుకుని అత్తవారింట్లో సుఖంగా వున్నావు. వాళ్ళేమో అద్దెకొంపలో చస్తున్నారు. కట్నమివ్వటానికి ఆడవారికే లేనిబుద్ధి తీసుకునే మగవాడి కెందు కుంటుంది. ఒకరికంటె మరొకరు రేట్లు పెంచుతున్నారు. అమ్మ, బామ్మ నన్ను కోప్పడ్డారు. ఏదైన ముఖంపైనే అనేస్తావని తెలిసిన సరళ, జీవంలేని చిరునవ్వుతో ఏం చేస్తాం రమా, పరిస్థితులప్రభావం అనేది. మరలా ఆ పరిస్థితులతోనే నన్ను రాజీ పడమంటావా నాన్నా?

పిచ్చితల్లి, మంచికో, చెడుకో వరకట్నమనేది తర తరాలుగా పాతుకపోయింది. దానికి ఎరువు నీరుపోసి పెంచుతున్నారు ఇవ్వగలిగే స్థోమతున్నవాళ్ళు. లేనివాళ్ళూ ఆదారే అనుసరిస్తున్నారు. అనుసరించక తప్పటంలేదు. ఆచారాలంటూ పెద్దలు, అవసరాలంటూ పిన్నలు దానిని సమర్థిస్తున్నారు. వరకట్నాని రూపుమాపాలని, కాలేజీలో ఉపన్యాసం చెప్పిన యువకుడు, కాలేజీలో ప్రణయ కలాపాలు సాగించి వివాహం చేసుకుంటానని మాటిచ్చిన యువకుడు, తండ్రి లక్షరూపాయల కట్నం మాట్లాడగానే అన్నీ మరచి తండ్రివెంట నడుస్తాడు. కారణం ఏమిటంటావు. డబ్బమ్మా. ఊహలకు, వాస్తవానికి నింగికి. నేలకు వున్నంతతేడా వుంది. తల్లీ నేనేం చేసినా నీ మేలుకోరే చేస్తానమ్మా. కట్నం లేకుండా ఆడపిల్లను పెళ్ళి చేసుకునే వారు నూటికి పదిమందికూడా లేరమ్మా.

నేను చూసిన వరుడు రామం. ఉద్యోగం ఇంజనీరు. స్వగ్రామములో ఇల్లు, భూమి అన్నీవున్నాయిట. మనకు చాలా దగ్గరవారు చెప్పారు. ఇన్నిరకాల అనువైన సంబంధం తిరిగి తీసుకురావాలన్నా దొరకదు. వారికై వారే మనింటికి వచ్చారు. అందుకే నీ అనుమతితో ఖాయం చెయ్యదలచాను. జీవితంలో అతి ముఖ్యమైనది, పవిత్రమైనదీ అయిన వివాహాన్ని ఎవరూ కాదనలేరమ్మా!

సమాజం స్త్రీని ఒంటరిగా బ్రతుకనివ్వదు తల్లీ. నాన్న మాటలు మననం చేసుకుంటూ మౌనం వహించాను. ఆడంబరంగా మా వివాహం జరిగింది. తక్కువ వ్యవధిలోనే ఆయన నెలాంటివారో గ్రహించాను. ఆయనకు లేని వ్యసనం అంటూ లేదు. ప్రతి చిన్నవిషయానికి ఆర్డరు జారీ చేసినట్లు మాట్లాడేవారు. అది నాకు గొడ్డలిపెట్టులా వుండేది. మామధ్య భార్యా భర్తల కుండాల్సిన అనుబంధ అనురాగాలు లేనేలేవు. ఓర్పు వహించి ఎంత సర్దుకుపోయినా చిన్న చిన్న కలహాలు రేగుతూవుండేవి. మాటల మధ్యలో అంటుండేవారు. మా ఫ్రెండ్ సురేష్‌కు 80 వేలిచ్చారనో, మా ఫ్రెండ్‌కి లక్ష ఇచ్చారనో, తను కాబట్టి తక్కువ కట్నంతో దయతలచి చేసుకున్నట్లు మాట్లాడేవారు. మరి కట్నం తక్కువైనా చదువుకున్న భార్య కావాలని ఎందుకన్నట్లు? నాలో నేను ప్రశ్నించుకునేదాన్ని. ఈనాటి యువ




మా ప్రత్యేక తయారింపులు!!

* డి. ఆర్. ఫైన్ * మాసర్
* బజాజ్ ఫైన్ * ఐలెట్
* కూల్ టెక్స్ * కాపిటల్
* సంగమ్ ఇంటర్‌లాక్ * ఓవిన్
* టిప్‌టాప్ * కింగ్ కాంగ్
* కై రాజ్ * రాకెట్

ఇవికాక ॥ జెట్టీలు ॥ లండన్ ॥ సిమిత ॥ బాబి అన్నిరకాల కలర్ షర్టులు మరియు ఫాన్సీరకాలు అన్ని ప్రముఖ బట్టల షాపులలోనూ దొరుకును.

BAJAJ KNITTERS - Lakshminagar - Tirupur - 638 602.

కుల చాలమందిలాగ ఆయన డిగ్రీ చదువుకున్నభార్యంటే సొసైటీలో పేరుకోసం, కాని ఇంట్లోమాత్రం తన భార్య తనచేతిలో కీలుబొమ్మలాగుండాలి. ఆ బొమ్మకు మనసు, వ్యక్తిత్వం వుండకూడదు. ఆఖరికి ఏదైనా పుస్తకం చదువుకోటానికికూడ భర్త అంగీకారం కావాలి. భాషలోనే కాని భావాల్లో మార్పురాని ఇలాంటి పురుషు లున్నంత కాలం స్త్రీజాతి అట్టడుగునే వుండిపోతుందేమో!


మా ప్రక్కపోర్షను విమలనడిగి ఏవైన పుస్తకాలు తెచ్చుకునేదాన్ని. ఒకరోజు రంగనాయకమ్మ రాసిన 'ఇదేనా న్యాయం' పుస్తకం చదువుతున్నాను. చేతిలోని పుస్తకం తీసి గిరవాటేశారు. నాకిష్టంతేకుండ నీవా పుస్తకాలు చదవ టాని కెంతధైర్యం. అంతకుముందొకసారి 'పేకమేడలు' చదువుతుంటే ఆమె రాసినపుస్తకాలు చదవొద్దని మంచిగా చెప్పారు. నాకున్న పుస్తకాలపిచ్చితో మరలా ఈ పుస్తకం తీసుకున్నాను. నాకు రోషంతోకూడిన కోపమొచ్చింది.

రంగనాయకమ్మ పుస్తకాలంటే నాకిష్టం అన్నాను పెద్దగా. నీ యిష్టాలతో నాకు పనిలేదు. అంటే నాకు పుస్తకాలు చదువుకునేపాటి స్వాతంత్ర్యం లేదా? అహహా.... ఆడదానికెపుడూ స్వతంత్రం లేదు. ప్రకృతి సిద్ధంగా స్త్రీ ఎప్పుడూ బలహీనురాలు కావచ్చు. పురుషులతోబాటు స్త్రీ అన్నిరంగాలలో ముందంజవేస్తుంది. ఏమిటీ ముందంజ, పొట్టకూటికి మగవాడిమీద ఆధారపడే ఆడదానికి సమానత్వం, వ్యక్తిత్వం, శభాష్, మీరేం ఎగతాళి చెయ్యక్కర లేదు. స్త్రీ పొట్టకూటికోసం మగవాడిమీద ఆధారపడే రోజులు పోయాయి. స్త్రీలూ ఉద్యోగాలుచేస్తూ తమ కాళ్ళ మీద తాము నిలబడటం నేర్చుకుంటున్నారు. ఇంతకీ ఆ చెత్తపుస్తకాలు చదవాల్సిందేనా? నేనేదో సమాధానం చెప్పబోయేలోపు, వారికిష్టంలేనిపని మానెయ్యొచ్చుగదా?

గొంతువిని పైకి చూశాను. అత్యంత ఆధునికంగా తయారై పలుచటి ఉల్లిపొరలాంటి దుస్తులతో చూడగానే ఆకర్షింపపడేటట్టుగా వుంది. మీరెవరు? మా దంపతుల విషయంలో, మీ సలహాలేమిటి? కోపంగ అన్నాను. ఆ అమ్మాయి ఏం జవాబివ్వకముందే, ఓ సుశీల. నువ్వా రారా కూర్చో అంటూ మర్యాదలు చేయసాగారు. నేను వాళ్ళిద్దరి వైపు మార్చి, మార్చి చూశాను. ఏమిటలా చూస్తావు. మా కంట్రాక్టరు కూతురు సుశీలారావ్. కాఫీ తీసుకురా, ఆర్డరు జారీ చేశారు. మౌనంగ లోపలకు నడిచాను. మా దాడీ మిమ్మల్ని తీసుకు రమ్మన్నారండి. రాగం తీసింది. ఇద్దరూ కాఫీతాగి వెళ్ళిపోయారు.

పై సంఘటన జరిగినతరువాత మా ఇరువురిమధ్య మాటలు లేవు. యాంత్రికంగా నాపనులు చేసేదాన్ని. ఏదో ఒకవిషయంలో కదిలించి తగువు పెట్టుకునేవారు. రాను, రాను, మా సంసారంలో కలత లెక్కువయ్యాయేగాని, తగ్గటం లేదు. కంట్రాక్టరు కూతురు సుశీల రాకపోక లెక్కువయ్యాయి. నాలో ఒకరకమైన నిర్లిప్తత ఏర్పడింది.

మా సంసారమిలావుండగా, అంధకారంలో ఆశాకిరణం లాగ నేను తల్లి నవబోతున్నానని తెలిసింది. ఈవిషయం తెలిసిన తర్వాతైనా మారకపోతారా అనుకున్నాను. చాలా రోజులతర్వాత వచ్చిన ఆయన ఫ్రండ్ రమేష్‌తో ఏవో పిచ్చాపాటి మాట్లాడుతూ కూర్చున్నాను. వీడిపద్ధతేం బాగుండలేదమ్మా, నీవు కొంచెం అదుపులో పెట్టమ్మా అన్నారు. నేనేమి జవాబుచెప్పకముందే తూలుతువచ్చారు. ఏమిటిరా కూశావ్. నేను లేనప్పుడు నా పెళ్ళాంతో కులకడానికి వచ్చావా అంటూ అతనిషర్టు పట్టుకున్నారు. ఏమిటండి, వదలండీ అంటూ అడ్డు పడ్డాను. పెద్ద పతివ్రత ఫోజులుపెట్టి సుశీలనేమో అంటున్నావుగా అంటూ చెంపలు వాయించాడు ఎడా, పెడా. రమేష్‌ముఖం రక్తం లేనట్లుగా పాలిపోయింది. మెల్లగా బయటకు వెళ్ళాడు.



తలుపులుమూసి లోపలకొచ్చాను. నువుకాదు, నా భార్యవి, సుశీల నాభార్య. సుశీల ఈజ్ మై వైఫ్ అంటూ పరుపుపై పడ్డారు. తమ తప్పుల్ని కప్పిపుచ్చుకోడానికి ఎదుటివారిపై ఎలాంటి నిందలైనా వేయటానికి వెనుదీయని ఇలాంటి పురుషపుంగవుల కెలాంటి సమాధానం చెప్పాలి. ఉప్పెనలాగు దుఃఖం ముంచుకొచ్చింది. మంచం మీదపడి భోరున ఏడ్చాను. తల్లి నవబోతున్నానన్న సంతోషం దిగజారిపోయింది.

* * *

నీకు గుర్తుందో, లేదో మన పనిమినిషి లచ్చిమొగుడు తాగి కొడితే ఏడుస్తూ ఆ రంకిముండిని చూసిన కళ్ళతో నేను దయ్యంలా కనబడుతున్నా రమ్మగారు. ఈడిజిమ్మడ ఉత్త పుణ్యానికి కొట్టాడు అని తిట్టేది. మరుసటిరోజు వాడితో సినిమాకెళ్ళేది. నిన్న కొట్టాడన్నావు. ఈరోజు వాడితో సినిమా ఎలా వెళ్లావే అంటే మరి బెట్టుగాకూర్చుంటే సంసారం సాగేదెలా అమ్మగారూ అనేది. కోపంగా దానివైపు చూస్తూ నీలాంటిభార్య లుండబట్టే వారిలా పెట్రేగిపోతున్నారు. వాడితో కాపురం చేసేకంటె చావు నయం. నీసంపాదన నీకుంది, నీబ్రతుకు నువ్వు బ్రతకగలవు. అయినా వాడుకొడితే ఏడ్చి, వాడు పలకరించగానే ఇకిలిస్తావు. అమ్మ, చాలా కోప్పడుతున్నారు. వారిమాటలు లెక్కచేయకుండా మారుతున్న కాలంతోపాటు మహిళలు ముందంజవేయాలని, భర్త కొట్టినా, తిట్టినా పాదాలదగ్గర చోటు యివ్వమనే పాతభావాలుపోయి ఎవరికివారు స్వతంత్రంగా బ్రతికి బానిసత్వానికి విముక్తి చూపాలని, అందాక స్త్రీ లోకానికి మనుగడలేదని చెప్పాను.

* * *

అక్కా అప్పుడు నేనుచెప్పే ఆదర్శాలు, ఆశయాలు ఇపుడు వెలసిపోయిన పాత గుడ్డపేలికల్లా నన్ను వెక్కిరిస్తున్నాయి. ఆలోచిస్తే నాకంటె లచ్చిసంసారం ఎన్నోరెట్లు నయం. తెలియని లచ్చిమొగుడు బయట బాదేవాడు, ఈయన ఇంట్లో బాదుతున్నాడు. పరువు బజారు కెక్కకూడదు పైకి ఆదర్శదంపతుల్లా కనిపించాలి. స్త్రీలపరిస్థితి. అప్పటికీ, యిప్పటికీ ఒకేరకంకా వుంది. పూర్వం స్త్రీలను యినుపసంకెళ్ళతో బంధించేవారు. ఇప్పుడు బంగారు పూత పూస్తున్నారు. ఆలోచనలతో తెల్లవారింది. వంట యింట్లో పని చేసుకుంటున్న నేను అలికిడికి తలఎత్తి చూశాను. రమా నీకు ఓ శుభవార్త చెప్పనా? ఆసక్తి లేకుండ ఆయనవైపు చూశాను.

నాకు ఏ. ఇ. గా ప్రమోషనొచ్చింది. ఇదంతా ఎవరి ప్రభావమో తెలుసా? తెలుసు' కంట్రాక్టరు రామారావు గారిది. నీకెలాతెలుసు. వాళ్ళమ్మాయితోకలిపి తిరుగుతుంటె మీకామాత్రం సహాయం చెయ్యరా? ఏమన్నావ్ కోపంగా చెయ్యెత్తాడు. రాత్రి మీరన్నమాటలు మరొకసారి గుర్తు చేసుకోండి. నేనేం పాపం చేశానని నన్నిలా బాధపెడ్తున్నారు. నేనిపుడు మామూలుమనిషిని కాను. అంటే ముఖం చిట్లించుకున్నారు. మీరు తండ్రి కాబోతున్నారు. ఎలాగో

మేలైన పొగాకుతో, అత్యుత్తమమైన ఆకులతో, నిపుణులైన పనివారులచే తయారు చేస్తున్నాము.

మల్లీస్సేరి బీడీలు

అత్యుత్తమమైనదని లక్షలాది ప్రజలు వాడుతున్నారు.




Grams: "Mallisseri" Phone: 24031

Mallisseri Beedi Works

SULLIVAN STREET, COIMBATORE - 641 001.

USE......
ALWAYS
★
BEST IN THE
MARKET
★
Phone: 21945
REGD. TRADE MARK
Diamond
IS : ISI 4964-80
Banians
Diamond Knitting Company
86-A, Mangalam Road : : TIRUPUR – 638 604.

దుఃఖాన్ని అదిమిపెట్టి అన్నాను, అయితే లేడీడాక్టరు దగ్గర కురాచెయ్యి పట్టుకున్నారు.

ఎందుకు అన్నాను ఆశ్చర్యంతో: ఇప్పుడు పిల్లా, పీచు అంటూ ఈబాధ్యతలలో యిరుక్కోవటం నాకిష్టం లేదు. అందుచే ఎబార్షను చేయించుకో. మీరేదో నాటకం ఆడుతున్నారు. సుశీలతో మీ యిష్టంవచ్చినట్లు తిరగండి. కాని దయచేసి ఆమాటనొద్దు. ప్రాధేయపడ్డాను. వీల్లేదు; నేచెప్పినట్లు వినాల్సిందే. మీమనస్సు పాషాణం. తండ్రి కావటానికి యెవరుమాత్రం అయిష్టపడతారు. నే నొప్పుకోను అన్నాను. అంతే నాకేమయిందో తెలియదు. తెలిసేసరికి హాస్పిటల్‌లో వున్నాను. విషయంతెలిసి నాన్న వచ్చారు. కుమిలి, కుమిలి ఏడ్చాను. తను త్రోసి కింద పడవేసిన సంగతి చెప్పకుండ, మెట్లుదిగుతూ జారిపడిందని ఇలా జరుగుతుందని తను అనుకోలేదని, తండ్రి కాబోతున్నందుకు తానెంతో సంతోషపడ్డానని, నాన్నతో ఏమేమో మాట్లాడుతున్న ఆయననుచూస్తే ఆసహ్యమేసింది. నా ఆరోగ్యం జాగర్తగా చూచుకోమని నాన్న వెళ్ళిపోయారు.

వారంరోజులతర్వాత హాస్పిటల్‌నుండి డిశ్చార్జి చేశారు. ఓపిక తెచ్చుకుని పని చేసుకుంటున్నాను. అయిందా అమ్మాయిగారిపని. సరే ఆగొడవంతా నాకెందుకుగాని సుశీల నేను సినిమా కెళ్తున్నాం తలుపేసుకో, అంటూ బయటకు వెళ్ళారు. అనారోగ్యంతోవున్న భార్యను వదలి, కంట్రాక్టరు కూతురుతో సినిమాకెళ్ళిన ఆమనిషితో సంసారం కంటె చావు నయమనిపించింది. అక్కడొక క్షణం ఉండ బుద్ధికాలేదు. పెట్టె, బేడా సర్దుకుని వచ్చేసాను. తీయని తలపులతో ఆ యింట్లో అడుగుపెట్టాను. తీరనివేదనతో పుట్టింటికి చేరాను.

నన్నుచూసి అమ్మ, నాన్న నిర్ఘాంతపోయారు. జరిగినదంతావిని నాన్న బాధపడ్డారు. అమ్మ నన్ను ఎలాగో అక్కడికి పంపించాలని చూసింది. ఇంతలో కోర్టుద్వారా విడాకులు కావాలని లెటరొచ్చింది. అక్కా ఒకోసారి నేనే తొందర పడ్డానేమో అని అనుకునేదాన్ని. కాని లెటరు చూశా కనిపించింది. ఎప్పుడెప్పుడు నాపీడ వదిలించుకుందామా అని ఆయనే అలా చేశారని. విడాకు లిచ్చినపుడు నాలో నేను ఎంత కుమిలిపోయానో తెలియదు. నా వైవాహికజీవితం మూడునాళ్ళ ముచ్చటవుతుందని కలలోకూడ అనుకోలేదు. దాంపత్యజీవితం ఒక పీడకలగ నాలో నిలిచిపోయింది. నాన్న ఎవరిద్వారానో ప్రయత్నించి మెమోరి కాన్వెంటులో టీచరుగా వేయించారు. గత జీవితానకి స్వస్తి చెప్పి, క్రొత్తజీవితానికి నాంది పలికాను. చిన్నపిల్లలను లాలించి పాడించి, వారికి చదువుచెపుతూ సంతోషపడేదాన్ని.

* * *

కొద్దిరోజులకే సుశీలతో వారి వివాహం జరిగిందని తెలిసి అమ్మ రాగాలు పెట్టింది. నాన్న నోరు మూసుకోమన్నారు. నేనదేదో మామూలువిషయంలా మౌనం వహించాను. తనాపాత్రలో ప్రవేశించటంవలన, మరొకపాత్ర స్టేజీనుండి బలవంతంగా తోసివేయబడుతుందని తెలిసి మా సంసారంలో కలతలకు కారణమైన సుశీల పెళ్ళి చేసికొని సంసారం చేస్తున్నమనిషితో కూతుర్ని చనువుగా తిప్పి భార్యను వదలగానే కూతుర్నిచ్చి పెళ్ళిచేసిన సుశీల తల్లిదండ్రులు, పలుకుబడిగల కంట్రాక్టరు, కోరివస్తున్న సుశీలనుచూసి నాకు అన్యాయం చేస్తున్నావనే తలంపేలేని ఆయన. వీరంతా నాదృష్టిలో క్షమించరాని నేరస్థులు.

నాపరిస్థితులలో ఇంకో స్త్రీవుంటే ఏంచేసేది? మన పవిత్రభారతదేశంలో భర్త చనిపోయిన స్త్రీకున్న సానుభూతి, భర్త వదిలేసిన స్త్రీకి లేదు. తప్పు భర్తదయినాసరే, బిడ్డా, పాపా లేకుండ ఎవరికోసం బ్రతకాలని విరక్తి చేసుకునేవారేమో కాని అది నాకెంతమాత్రము ఇష్టం లేనిపని. సమస్యకు పరిష్కారం చావుకాదని, పుట్టినందుకు జన్మ సార్థకం చేసికోవాలని, భర్త ఆదరలకు నోచుకోనివారికి చావే శరణ్యం కానక్కరలేదనీ, స్త్రీ స్వతంత్రగ బ్రతకటం నేర్చుకుందని, ఇప్పటి మనుష్యులు విశాలభావాలు కలవారని, ఏస్త్రీకైనా అన్యాయం జరిగితే స్త్రీజాతంతా అండగానిలబడి ఆమెను ముందంజవేయిస్తుందని రూపిద్దామనుకున్నాను.

అక్కా, నా ప్రయత్నాలొకటీ ఫలించలేదు. నన్నడుగడుగునా పరాజయమే వరించింది. చిత్తుగా ఓడిపోయాను. ఈసమాజం, ఈ స్త్రీలు, ఈ పుస్తకాలు, ఈ ఉపన్యాసాలు అన్నీ నన్ను మోసగించాయి. ఈ సమాజం ప్రగతిపథంలో ముందుకు పోవడంలేదని, నిజమైనప్రగతి నేదీ సాధించలేదనీ, స్త్రీలలో ఏమార్పు రాలేదనీ, ఈ మనుషులంతా పయోముఖ విషకుంభాలనీ, ఈ ఉపన్యాసాలన్నీ ఉత్త మెప్పుల కోసమేనని, పుస్తకాలు కేవలం కాలక్షేపంకోసమేననీ గ్రహించేసరికి స్థాణుమైపోయాను' నాదే తప్పయితే ఈ సమాజం ఏ శిక్ష విధించినా సంతోషంగా స్వీకరిస్తాను. ఏ అపరాధం లేకుండా నన్నెందుకిలా హింసిస్తుం దీసంఘం?

మార్పుని అంగీకరించనివారు మార్పు రావాలి, మార్పు రావాలి అని గొంతుచించుకుని నాలాటి వారి నెందు కిలా మోసగిస్తారు? చితికిపోయిన స్త్రీనిచూసి జాలి, సానుభూతి లేకపోగా చిత్రహింస చేస్తారెందుకు? ఆచరణలోలేని ఆదర్శాలెందుకు? అన్నీ ప్రశ్నలే, జవాబే లేదక్కా-

భర్తనొదిలేసి ఉద్యోగమెలగ పెడుతుందని హీనమైన మాట లెన్నో అన్నారె, ఆ కారణంగా నాభర్త నీచాతినీచమైన తిట్లు తిడుతున్నపుడు, చిన్న చిన్న తప్పులకే చెంపలు వాయగొట్టినపుడు, చివరకు నాకడుపులో శిశువునుకూడ తన స్వార్థానికి బలి తీసుకున్నపుడు ఏం చేసిందీ సంఘం? హృదయవిదారకంగా ఏడిచే నేను కనపడలేదా సమాజానికి? ఆవేదనతో అలమటించిపోతూ నేను చేసే ఆక్రందన వినిపించలేదా ఈ మనుష్యులకు? వివిపించింది. మౌనం వహించింది. ఎందుచేత? నేను స్త్రీని కాబట్టి. స్కూల్లో తోటి టీచర్ల బాధ, వీధిలో అమ్మలక్కల బాధ, భగవాన్.... ఎందుకు అందరూకలిసి ఒకమనిషిని ఇన్నిబాధలు పెడతారు. నే చేసిన తప్పేమి? ధైర్యంగా నా కాళ్ళమీద నిలబడటం తప్పా? భర్త వదిలేసినా బ్రతకటం తప్పా? స్త్రీగా పుట్టడమే తప్పా?

స్త్రీలవిషయాలన్నీ తెలిసిన స్త్రీలుగూడ ఎందు కిన్ని అభాండాలు వేస్తారు. వీరేనా వేదికలమీద కాచ్చేసరికి ఆదర్శాలు వల్లించేది. అందుకేనా నరులకు నాల్గు నాలుకలంటారు. అక్కా నేను చాలా మొండిదాన్ని. అవమానాలు




మేము అతినూతనమైన యంత్రసాధనములను అమర్చి అతి సరసమగు, అత్యాకర్షణీయముగా, నేత్రానందకరమైన, జంకాణాలు మరియు బెడ్‌షీట్లను తయారించుచున్నాము. మహాశయులు మాకు చేయూతనిచ్చి అత్యధికముగా ఆర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ ఆర్డరును వెంటనే గమనించి సప్లయి చేయుదుము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

**Sivakumar Industrials**

BHAVANI - 638 301.

P. B. No. 38. Phone. No. 265

పొందికూడా దేనికీ, చలించలేదు. ఎవరేమనుకున్నాసరే లెక్కచేసేదాన్ని కాదు. అంతకన్నా ఉషారుగా వుండే దాన్ని. నావారికి నామీద విశ్వాసం వుంటే చాలనుకునేదాన్ని, ఎంత పిచ్చిదాన్ని.

* * *

పండుగ శెలవులకొచ్చిన నిన్ను, బావను, పిల్లలను చూసి ఎంతో సంతోషపడ్డాను. బావతో వాదనలు, పిల్లలతో కబుర్లూ, ఆట పాటలు. చాలా సరదాగా గడుస్తున్నయి రోజులు. కాని అక్కా, బావతో సరదాగా నవ్వుతూ మాట లాడినంత మాత్రాన నీ వపార్థం చేసుకుంటావని అనుకో లేదక్కా' ఇదివరకు ఏన్నోసార్లు బావతో సరసాలాడు తుంటే నవ్వేదానివి. మరి నేనలాంటి రమను కానా? భర్త వదిలేసినంతమాత్రాన నీభర్తను ...... అనుకున్నావా అక్కా? ఎంత వక్రంగా ఆలోచించావు.

స్కూలునుండివచ్చి బట్టలు మార్చుకుంటున్న నేను మీరు మాట్లాడుకునేమాటలు విన్నాను. అమ్మా, మన రమ ఏమో ననుకున్నాను. అందరు మంచిది కాదనుకుంటే బావతో ఒకటే పకపకలు. ఆయన అంతకంటె దీనితో పేకాట ఆడను, క్యారమ్సు ఆడడం. ఇంతకీ దీనికే లేనిబుద్ధి మగవాడికి ఎందుకుంటుంది. ఛీ! ఛీ, నేనుండనమ్మా, వెళ్ళిపోతాను. నీమాటలు విని మాన్పడి పోయాను. అంతలో అమ్మ ఏం చెప్పనుతల్లీ! ఆ కాంతా రావుగాడితో ఒకటే గుస, గుసలు. కడుపు చించుకుంటే కాళ్ళమీద పడ్తుంది. ఎంత అన్యాయంగా మాట్లాడుతుంది అమ్మ!

ఎదైనా కాన్వెంటువిషయాలు మాట్లాడటానికి యింటి కొస్తారు. నేనంటె ఆయనకు చాలా వాత్సల్యము, ప్రేమ. నాన్నవయస్సుంటుంది. గంటలతరబడి అనేక విషయాలపై మాట్లాడుతూ కూర్చునేమాట నిజమే. అంతమాత్రంచేత అమ్మ అలా మాట్లాడాలా. కన్నకూతురు శీలాభిమానాల మీద అంత నమ్మకంలేదా! అమ్మ అనే దొకటే మాట. మగవారికేం ఎన్నయినా తిరుగుతాడు, ఎన్ని పెళ్ళిళ్ళయినా చేసుకుంటాడు. తన్నినా బాదినా స్త్రీకి భర్తే శరణ్యం. అమ్మలాంటివారే సమాజంలో స్త్రీలంతా స్త్రీకి స్త్రీయే శత్రువు అన్నసంగతి తెలుసుకున్నాను. అమ్మ, నీవు అనుకున్న మాటలు విన్నతర్వాత బ్రతుకంటె విరక్తి కలిగింది,

పాతికసంవత్సరాలకే నూరేళ్ళ అనుభవం చవి చూశా ను. ఆత్మహత్య మహాపాపమని తెలుసు. ఈ సమాజంతో పోరాడి అలసిపోయాను. సమాజంలో మార్పు మన మను కున్నంత త్వరగా రాదు. అలసిపోయిన నాకు విశ్రాంతి కావాలి. అందుకే ఈలోకానికి సంబంధంలేని మరో లోకా నికి, ఆదర్శాలు వల్లించడమే కాని ఆచరించటం తెలియని ఈసమాజంనుండి సాటిస్త్రీనిచూసి దయ, సానుభూతి లేక పోగా అభాండాలువేసే ఈ స్త్రీలనుండి, జీవితంలో ఎదురు దెబ్బతగిలి ఒకస్త్రీ కుములిపోతుంటె తలా ఒకరాయివేసి చప్పట్లు చరిచే ఈ వ్యక్తులనుండి సుదూరంగా వెళ్తున్నాను,

అక్కా, నాకంటె పెద్దదానివి. ముందే పెళ్ళి చేసుకుని వెళ్ళిపోయావు. అన్నీ సంగతులు రాశాను. చనిపోతూనే రాసిన లెటరు అక్షరాలా నిజం. బావ మంచిమనసుగల యోగ్యుడు. బావన్ను అపార్థం చేసుకోక అక్కా? పిల్లలకు నా ఆశీస్సులు. ఇదంతా చదివినతర్వాత నీలో లోపలి పొరల్లో అణువంతైనా జాలిలేదా? ఉంటే సానుభూతితో రెండు కన్నీటిబొట్లు కార్చు.

అభాగిని.

రమ.

ఏమండీ, రమని హత్యచేసింది నేనండి. మిమ్మల్ని దాన్ని అపార్థం చేసుకున్నాను! మధు చేతుల్లో ముఖం దాచుకుని బావురుమంది లలిత. ఏమిటిది లలితా, మధు కంఠంలోగూడ దుఃఖం. అవునండీ, రమ చావుకు కారణం నేను పిచ్చిదానిలా తల బాదుకోవడం మొదలుపెట్టింది. నీవిలా ఏడిస్తే రమ ఆత్మ శాంతించదు. లలితా మన సమా జంలో మార్పు రానంతకాలం మన సమాజ మేర్పరచిన ధర్మశాస్త్రాలు, నీతిసూత్రాలు మారనంతకాలం రమలాంటి జీవితాలకు విముక్తి లేదు. గంభీరంగా అన్నాడు మధు,

(సమాప్తం.)

బపితా వారి...
ప్రత్యేక తయారింపులు
, సీఫోర్, , చూస్త్రీ,
, రావ్ టూ, , సెలెక్ట్ ఒన్
, దట్ సెలెక్షన్.
ఇవే మా ప్రత్యేక తయారింపులైన
జెట్టీలు - బనియన్లు.
తయారించువారు :
Phone: 22909
BAPITA KNITTERS
Lakshmi Nagar, Tirupur 638602.